గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సిబ్బంది పనితీరును పరిశీలిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ వార్డు కార్యాలయంలో సోమవారం విద్యుత్ సిబ్బంది పనితీరును కార్పొరేటర్ పరిశీలించారు. ఈ నెల 15వ తేదీ వరకు వార్డు కార్యాలయంలో విద్యుత్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. అర్హులైన వారందరూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న నంబర్‌తో పాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్లను అందజేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వార్డు పరిపాలన అధికారి రాజుగౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ



మల్లాపూర్: ఎక్స్‌ట్రా మైల్ ఫౌండేషన్ స్వయం ఉపాధి కల్పన ప్రాజెక్ట్‌లో భాగంగా మల్లాపూర్ సూర్యనగర్ కాలనీలోని సబల స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్‌లో శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం వారికి దాతల సహకారంతో ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తున్నారు. సోమవారం దాతలు పద్మ, ఫణేష్, రవి, సౌందర్య సహాయంతో నాలుగు కుట్టు మిషన్లను అర్హులైన మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో సెంటర్ హెడ్ నరేందర్, కో ఆర్డినేటర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

త్వరలో సమస్యలకు పరిష్కారం



కుమ్మరి కుంటలో పర్యటిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జీహెచ్ఎంసీ అధికారులు, స్థానికులతో కలిసి సోమవారం కుమ్మరి కుంటలో విస్తృతంగా పర్యటించారు. కాగా స్థానికులు తమ సమస్యలను కార్పొరేటర్‌తో ఏకరువు పెట్టుకున్నారు. వరద నీటి కాలువలను ఏర్పాటు చేయాలని, కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్స్ చుట్టూ ఫెన్సింగ్ వేయించాలని, చాలా వరకు లో ఓల్టేజీ సమస్య ఉందని తెలిపారు. దీంతో సంబంధిత అధికారులను కార్పొరేటర్ అప్రమత్తం చేసి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ల వినతి



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న కాంట్రాక్టర్లు

మల్కాజిగిరి: బిల్లులు చెల్లించాలని ప్రజావాణిలో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని కాంట్రాక్టర్లు సర్కిల్ డీసీకి వినతి పత్రం అందజేశారు. అసోషియేషన్ అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ గతేడాది ఫిబ్రవరి నెల నుంచి బిల్లులు చెల్లించడం నిలిపివేశారని, దీనితో కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఒకవైపు ప్రజాప్రతినిధులు పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఒత్తిడి తెస్తున్నారని, బిల్లులు వస్తేగానీ పనులు చేయలేమని ఇప్పటికైనా బిల్లులు చెల్లించాలని ఫిర్యాదు చేశామన్నారు. ప్రసాద్, జంగయ్య, తిమ్మరాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

బాలకృష్ణనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా స్వామి



రామంతాపూర్: భగాయత్‌లోని బాలకృష్ణనగర్ సంక్షేమ సంఘానికి సోమవారం బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో కొలిచల్మ స్వామి తన ప్రత్యర్థులను భారీ మెజార్టీతో ఓడించి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకృష్ణనగర్ కాలనీ సంక్షేమం, అభివృద్ధికి అందరూ సహకారం తీసుకుని కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానికులు జహంగీర్, మహేశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: అల్వాల్ డివిజన్ ఎంఈఎస్ కాలనీలో ఎస్‌కే రెసిడెన్సీలో సోమవారం కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాలనీలో అవుట్‌లెట్ సమస్య ఉన్నందున సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో జలమండలి ఇన్‌స్పెక్టర్ శేఖర్, మల్లేష్‌గౌడ్, ప్రేమ్, పులి రాజు, ప్రశాంత్. ప్రశాంత్, అరుణ్, సందీప్, కన్నాగౌడ్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బదిలీలు..!

- లోక్‌సభ ఎన్నికలకు ప్రారంభమైన సన్నాహాలు
- కొనసాగుతున్న మొదటి విడత ఈవీఎంల తనిఖీ
- మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఓటర్ల తుది జాబితా విడుదల



సాక్షి, మేడ్చల్ జిల్లా: లోక్‌సభ ఎన్నికలకు సన్నాహాలు కొనసాగుతున్న వేళ.. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఎన్నికల బదిలీల ప్రక్రియ మొదలైంది. శాసనసభ ఎన్నికల సమయంలోనే బదిలీలు చేపట్టాల్సి ఉండగా కేవలం తహసీల్దార్ల వరకు మాత్రమే నిర్వహించారు. ఈసారి పలు శాఖల్లో పెద్దఎత్తున బదిలీలు జరుగుతున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే ఒకేచోట మూడేళ్లు పైబడిన, జిల్లా ఆవిర్భావం నుంచి ఇక్కడే పాతుకుపోయిన ఉద్యోగుల వివరాలతో నివేదిక ప్రభుత్వానికి పంపించిన విషయం తెల్సిందే. దీంతో బదిలీల ప్రక్రియ జోరందుకుంది. ఆదివారం ముగ్గురు ఎంపీడీవోలను రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలకు పంపించారు. డీఆర్డీవో, పంచాయతీరాజ్, రెవెన్యూ, ఆబ్కారీ, పోలీసు తదితర శాఖల్లో దీర్ఘకాలికంగా, స్థానికులై ఉండి పనిచేస్తున్న ఉద్యోగులకు స్థానచలనం కల్పించారు. ఇతర జిల్లాల నుంచి డిప్యూటేషన్లపై వచ్చిన వారిని కూడా వెనక్కి పంపించడానికి అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది.

జోరందుకున్న బదిలీలు..

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో బదిలీలు జోరందుకున్నాయి. జిల్లా పరిషత్ సీఈఓ దేవసహాయం నాగర్‌కర్నూల్ జిల్లాకు జెడ్పీ సీఈఓగా బదిలీ కాగా, ఈయన స్థానంలోకి రంగారెడ్డి జిల్లాకు చెందిన జెడ్పీ సీఈఓ దిలీప్‌కుమార్‌ను బదిలీ చేశారు. అలాగే మేడ్చల్ జిల్లా జెడ్పీ డిప్యూటీ సీఈఓ సరిత జనగామ జిల్లాకు బదిలీ కాగా, ఆమె స్థానంలోకి రంగారెడ్డి జిల్లా జెడ్పీ డిప్యూటీ సీఈఓ నీరజను బదిలీ చేశారు. డీఆర్‌డీఏ పద్మజారాణి కామారెడ్డి జిల్లా డీఆర్‌డీఏగా బదిలీ కాగా, ఆమె స్థానంలోకి వెయిటింగ్‌లో డిప్యూటీ సీఈఓ సాంబశివరావును డీఆర్‌డీఏగా బదిలీ చేశారు. మేడ్చల్ ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్ వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారిగా బదిలీ కాగా, ఆయన స్థానంలో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దీన్‌ను నియమించారు. మల్కాజిగిరి ఎక్సైజ్ అధికారి అరుణ్‌కుమార్‌ను గద్వాల్ జిల్లాకు బదిలీ చేయగా, ఆయన స్థానంలో భువనగిరి–యాదాద్రి జిల్లాకు చెందిన ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్ బదిలీపై వచ్చారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారి రమణమూర్తిని వనపర్తి జిల్లాకు బదిలీ చేయగా, ఆయన స్థానంలో ములుగు జిల్లాకు చెందిన కొండ వెంకయ్యను డీపీఓగా బదిలీ చేశారు. డీపీఓ రమణమూర్తి పనితీరుపై ఇప్పటికే కలెక్టర్ సీరియస్‌గా ఉండగా, జిల్లా అదనపు కలెక్టర్(లోకల్‌బాడీ) అభిషేక్ అగస్త్య గతంలో ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కోరినప్పటికీ, రాజకీయ పలుకుబడితో ఇక్కడే కొనసాగినట్లు తెలుస్తోంది.

మొదలైన లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ

- కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఈ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునే ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. ఎన్నికల నిర్వహణ తీరుపై నియోజకవర్గ రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. కలెక్టరేట్లో మొదటి విడత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల తనిఖీ కొనసాగుతోంది.
- మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. కొద్ది రోజుల్లోనే పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో శాసనసభ నియోజకవర్గాల్లో ఈవీఎంల మొదటి విడత తనిఖీ ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లా కలెక్టర్ గౌతమ్ అధ్వర్యంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, వీవీ పాట్స్, కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు పరిశీలన కొనసాగుతోంది. ఈనెల 14 వరకు తొలి విడత ఈవీఎంల తనిఖీ పూర్తికానుంది. ఆ తర్వాత ఈవీఎంల ర్యాండమైజేషన్ కొనసాగుతుంది. ఈ విధానం ఎన్నికలు నిర్వహించే సమయానికి మూడు విడతలుగా చేపట్టనున్నారు. చివరకు ఎలాంటి లోపాలు లేని ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు పంపిస్తారు.

పాలక మండలి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలి



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు సోమవారం కమిషనర్ వేణు గోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మెట్రో వాటర్ వర్క్ అధికారులతో సమావేశం గురించి, గుంతలుగా ఉన్న ప్రధాన రహదారులపై, పెండింగ్ సమస్యలపై అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని వారు వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి, తోటకూర అజయ్‌యాదవ్, బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, రాసాల వెంకటేశ్‌యాదవ్, బింగి జంగయ్యయాదవ్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, నేతలు పులకండ్ల జంగారెడ్డి, గుర్రాల వెంకటేశ్ యాదవ్, వెంకటేశ్‌గుప్తా, దానగల్ల యాదగిరి తదితరులున్నారు.

సీపీఐ సభ్యత్వ నమోదు

బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీపీఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, వివిధ రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు సభ్యత్వం పట్ల ఆసక్తి చూపుతున్నారన్నారు. సీపీఐ పేదల పక్షాన నిలబడి, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతోందన్నారు. పేదలపై జరిగే అన్యాయాలు, అక్రమాలపై సీపీఐ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడిపల్లి మండల కార్యదర్శి దండు రమేష్, ఇందిరానగర్ శాఖ కార్యదర్శి మాచర్ల కనకయ్య, పార్టీ సభ్యులు వెంకటమ్మ, లక్ష్మి, మణెమ్మ, సుజాత, రమేష్, ఆంజనేయులు, రజిత, యాకుబ్ పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో సీపీఐ నేతలు

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరిస్తాం



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న డీసీ శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో సోమవారం డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణిలో దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా కుక్కల బెడద, శానిటేషన్ తదితర సమస్యలను ప్రజావాణిలో ఫిర్యాదు చేశారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ నర్సింహారెడ్డి, స్వామి, నారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలి

మల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగాల, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న నిర్వహించే పారిశ్రామిక, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం నాచారం చౌరస్తా వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్.బోస్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరిపాలన అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందన్నారు. 16న దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్‌లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా పూర్వ అధ్యక్షులు ఎస్.శంకర్‌రావు, బుచిరెడ్డి, నేతలు నర్సింహ, కృపాకర్, సాయిలు, నర్సింగ్‌రావు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, టీఎస్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, నేతలు గణేష్, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, రాజు, అబ్దుల్లా, సత్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీఎస్.బోస్

రేపు వసంత పంచమి శ్రీసరస్వతి హోమం

గౌతంనగర్: వసంత పంచమి పురస్కరించుకొని బుధవారం గౌతంనగర్ డివిజన్ శ్రీజయగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం ఆధ్వర్యంలో బాసరలో శ్రీసరస్వతి హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు రఘుకిరాణాచార్యులు తెలిపారు. హోమంలో పాల్గొనే వారు ఫోన్: 90007 60076లో సంప్రదించాలి.

శబరిమలకు తరలిన భక్తులు



గౌతంనగర్: డివిజన్ సాయినగర్‌కు చెందిన సాయి సమాజ్ చారిటబుల్ ట్రస్ట్ మాజీ చైర్మన్ హన్మంతరావు గురుస్వామి సోమవారం భక్తులతో కలిసి శబరిమలకు తరలివెళ్లారు. కార్యక్రమంలో జ్ఞానం, భక్తులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్‌రెడ్డి



కుషాయిగూడ: మొన్నటి వరకు బీఆర్ఎస్‌లో సీనియర్ నేతగా ఉన్న చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన అనుచరులతో సమావేశమైన కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం దాదాపు ఖారరైనట్లు తెలిసింది.

వ్యక్తి అదృశ్యం



విజయ్‌చక్రవర్తి (ఫైల్)

మేడిపల్లి: కూరగాయల దుకాణం నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెంగిచెర్ల శ్రీలక్ష్మినర్సింహ హిల్స్‌లో నివాసం ఉంటున్న ముద్దుల విజయ్ చక్రవర్తి(39) బొల్లిగూడెంలో కూరగాయల దుకాణం నడిపేవాడు. డిసెంబర్ 27వ తేదీన బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోతులు, కుక్కల నుంచి కాపాడాలని వినతి



ఘట్‌కేసర్: ఎదులాబాద్ గ్రామంలో కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కోరుతూ బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీఓ నందకిశోర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. కోతులు, కుక్కలతో ఇబ్బందులు పడుతున్నామని లేఖలో తెలిపారు. ఎండలకు కుక్కలు మరింత రెచ్చిపోయే అవకాశం ఉందని అన్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, గ్రామశాఖ అధ్యక్షుడు కుమారస్వామి, చిరంజీవి వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాణించాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

రామంతాపూర్: భరత్‌నగర్‌లోని సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో సోమవారం నిర్వహించిన కల్చరల్ ఫెస్ట్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ బండారు శ్రీవాణి స్కూల్ చైర్మన్ సూరం రాంరెడ్డితో కలిసి పదవ తరగతి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ బీఎల్ఆర్ సంస్థ తరఫున ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమతారెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వర్‌రావు, ఇన్‌చార్జిలు ఎల్బీ రావు, చొక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి జన్మదిన వేడుకలు



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నాచారం బీఆర్ఎస్ నేతలు

మల్లాపూర్: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు నాచారం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలు రాజిరెడ్డి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెనోఖర్, మల్లేష్ యాదవ్, ముత్యంరెడ్డి, అంజిమాదిగ, భూపాల్‌రెడ్డి, తుంగ తిరుపతి, అశ్వత్థామ రెడ్డి, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న, చంద్రోఖర్, పెంటయ్య, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

చంద్రనగర్ కాలనీ సమస్యలను పరిష్కరించండి



అల్వాల్ సర్కిల్ ఉపకమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న చంద్రనగర్ కాలనీ వాసులు

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని చంద్రనగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కాలనీవాసులు అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ 23 సంవత్సరాల క్రితం సన్న పైపులైన్‌తో చేసిందని నిత్యం కాలనీలో ఏదో ఒకచోట డ్రైనేజీ రోడ్డుపై పారుతోందని తెలిపారు. దీంతో దుర్వాసన వెదజల్లి దోమల స్వైరవిహారంతో అనారోగ్యాల పాలవుతున్నామని తెలిపారు. కాలనీలోని రోడ్ నంబర్–1లో ఓపెన్ నాలా ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోందని, దానికి పైకప్పు వేయాలని కోరారు. కాలనీ మీదుగా బాక్స్ డ్రైన్ నిర్మించాలని కోరారు. కాలనీలో నీటి పైపు చివరి ఇండ్ల వారికి సరిగ్గా అందక తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను వెంటనే పరిష్కంచాలని కోరారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే.యాదగిరి, ఉపాధ్యక్షులు రాములు, నాగభూషణచారి, ప్రధాన కార్యదర్శి శేషారెడ్డి, కోశాధికారి ఎస్‌వీబీ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డికి సత్కారం



అల్వాల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డిని సత్కరిస్తున్న సఫాయి కార్మిక సంఘం నేతలు

అల్వాల్: జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం తెలంగాణ సఫాయి కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం కార్మిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో సంఘం ఫౌండర్ చైర్మన్ వేల్పుల కృపాదానము, ప్రధాన కార్యదర్శి చిత్తారి, పెరుమాళ్ స్వామి, వెంకటేష్, కుమార్ సతీష్, పురుషోత్తమ్, భాస్కర్, బాలరాజు, విష్ణు, జానీ తదితరులు పాల్గొన్నారు.

మధురానగర్ పార్కులో అక్రమ నిర్మాణం కూల్చివేత



కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్ మధురానగర్ పార్కులో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని సోమవారం కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. కాలనీకి చెందిన పార్కు స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పార్కు స్థలాన్ని కాపాడాలంటూ కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో విచారణ జరిపిన అధికారులు సదరు స్థలం పార్కు స్థలమేనని తేల్చి నిర్మాణాన్ని కూల్చివేశారు. కాప్రా టౌన్‌ప్లానింగ్ ఏసీపీ గిరిరాజ్ ఆధ్వర్యంలో చేపట్టగా న్యాక్ ఇంజినీర్ యోగీశ్వర్, చైన్‌మెన్ రాజు పర్యవేక్షించారు.

చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలి



చలో నల్లగొండ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

అల్వాల్: కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేఖ వైఖరిని నిరసిస్తూ చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలని మచ్చబొల్లారం డివిజన్ టీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం మచ్చబొల్లారం చలో నల్లగొండ సభ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, వెంకటేష్ యాదవ్, శోభన్‌బాబు, సత్యనారాయణ, అతిక్ పాషా, సురేష్, సులోచన తదితరులు పాల్గొన్నారు.